# నిర్ణయం

యం. రవీంద్రనాథ్

గోడ గడియారం గంటలు కొడ్తోంది.

ఆలోచనా తరంగాలకు బ్రేక్ వేసి లెక్క పెట్టసాగాడు ఉమామహేశ్వరరావు. సరిగ్గా పన్నెండు గంటలు. తనకింకా నిద్రపట్టలేదు. బహుశః ఆ రాత్రంతా నిద్రపట్టకపోవచ్చుకూడా. అసలే ఆస్తమా పేషంటు, ఇక ఏదైనా సమస్య ఆలోచనల్లోకి వచ్చిందంటే చాలు. మామూలు సమయాల్లోనే నిద్ర అంత తమాత్రం. ఇక, ఇప్పుడు, తెరలుతెరలుగా వస్తుండే దగ్గు, ఆయాసం, ఉక్కిరిబిక్కిరి చేసే ఆలోచనా పరంపర అన్నీ కల్సి తనమీద డామినేట్ చేస్తాయి.

ఇక నిద్రపట్టదని ఆయనకీ తెల్సు. ముగ్గురాడపిల్లల్తర్వాత ముచ్చటగా పుట్టి పెరిగిన ఒక్కగానొక్క కొడుకు. ఇరవై ఎనిమిదేళ్ళుగా తన మనస్సుల్లోనే మెదిలిన గారాల అబ్బాయి. ఉద్యోగంలో జాయినవటానికి అహమదాబాద్ వెళ్ళే సమయం ఇంకా కొన్ని గంటల్లోనే రాబోతుందన్న ఊహ హృదయాన్ని గట్టిగా పిండుతుంటే కళ్ళవెంట నీళ్ళు వస్తున్నాయి.

పెళ్ళి జరిగి నెల తిరగలేదు. పెళ్ళి తాలూకు సంబరాల ఛాయలు ఇంకా మనసునుండి సమసిపోలేదు.

'అదృష్టమంటే ఉమామహేశ్వరరావుగారిదే' అన్నారు కొందరు.

'బంగారంలాంటి కొడుక్కి వజ్రమంటి అమ్మాయి దొరికింది' అన్నారు ఇంకా కొందరు.

'దేనికైనా పెట్టిపుట్టాలోయ్ ' అనుకున్నారు మరికొందరు.

పెళ్ళయిన ఇరవై రోజులకు ఆఫీసరుగా అపాయింట్మెంట్ ఆర్డరువచ్చింది. ఎప్పుడో జరిగిన కాంపిటేషన్ పరీక్ష తాలూకు ఫలితమది. రాత్రింబవళ్ళు శ్రమించిన కష్టానికి పారితోషికమది.

అహమదాబాదైనా వెళ్ళాల్సిందే... అమెరికా అయినా వెళ్ళాల్సిందే. తప్పదు. ఒక్కసారిగా దగ్గు ముంచుకొచ్చింది. కొద్ది దూరంలోనే గాఢ నిద్రలోనున్న భార్య జానకి మేల్కొంది.

"ఏమయిందండీ...?" అనడిగింది కళ్ళు నులుము కుంటూ.

ఏమైందో ఆమెకీ తెల్సు. రోజూ మామూలేనన్న విషయంకూడా ఆమెకీ తెల్సు. తనేం చేయలేనని కూడా తెల్సు. అయినా అడుగుతూనే ఉంటుంది.

'కొంచెం మంచినీళ్ళు' అన్నట్టు సైగచేశాడు.

ఆయన మంచినీళ్ళు తాగిన తర్వాత ఆమె తన పక్కపై ఒరిగింది. ఓ పది నిముషాల్లో మళ్ళీ నిద్రలోకి జారుకొంది. ఆయనకి దగ్గు కాస్త తగ్గుముఖం పట్టింది.

తెలుగు సంవత్సరాల జాబితాను ఒక రౌండు పూర్తిచేసి రెండో రౌండ్‌లోకి అడుగుపెట్టిన ఉమామహేశ్వరరావు, జీవిత కురుక్షేత్రంలో గత నాలుగు దశాబ్దాలుగా తననే అనుసరించి కష్టసుఖాల్తో పోరాటం సాగిస్తున్న జానకి ముఖంలోకి తదేకంగా తన దృష్టిని సారించాడు ఓ రెండు నిముషాలు.,

సగం శిరోజాలు తెల్లబడ్డాయి.

అక్కడక్కడా ముడతలు పడ్తున్న శరీర భాగాలు.

'ఇక చివరి ఘట్టంలో అడుగుపెడ్తున్నావు' అని చెప్పక చెప్పే శారీరక మార్పులు.

ఓ దీర్ఘ నిట్టూర్పు విడిచాడు.

వివాహం జరిగిన తొలి సంవత్సరపు అనుభూతుల మధ్య జానకి విగ్రహం స్ఫురణకు రాగానే లీలగా గతం కళ్ళముందు మెదిలింది.

జానకి... నిజంగా ఎంత అందంగా వుండేది...!

అవయవాల్ని తగు కొలతలతో ప్రత్యేకంగా చేయించి అతికించారా అన్నట్టుండే శారీరక నిర్మాణం. అందమైన బొమ్మకు కీ ఇస్తే గెంతుతూ తిరిగే మాదిరిగా చకచకా పనులు చేసుకుంటూ తిరిగే చలాకీతనం.

అడుగడుగునా ఆదరించిన అనురాగవతి. స్వర్గసౌఖ్యాల్ని చూపించిన సౌందర్యవతి.

పెళ్ళయిన ఏడాదికే పుట్టింది మాలతి.

పుట్టిన మాలతి పెరుగుతూనే ఉంది.

బోసి నవ్వులతో, తప్పటడుగులతో, కేరింతలతో ఇల్లంతా అందమైన గందరగోళాన్ని సృష్టిస్తూ శుక్లపక్ష చందమామలా ఎదగసాగింది. తల్లిపాలు తాగే సమయం తప్ప అనుక్షణం, తన దగ్గరే ఉండేది.

చంద్రబింబాన్ని చూపిస్తూ గోరుముద్దలు తినిపించే వాడు. ఏడుస్తూవుంటే పక్కలో పడుకోబెట్టుకుని బుజ్జగిస్తూ నిద్రపుచ్చేవాడు.

మాలతి ఎల్.కె.జిలో జాయినయిన రోజు నిజంగా ఎంత మురిసిపొయ్యాడు తను. చిట్టిచేతుల్తో బ్యాగు, టిఫిను బాక్సు పట్టుకుని స్కూలుకెళ్తుంటే ఎన్నిసార్లు ముద్దెట్టుకున్నాడో...!

'నాన్నా' అని పిలుస్తుంటే అదో అందమైన అనుభూతి.

'నాకది కొనివ్వవూ?' అనడిగితే సాధ్యమైనంత తొందరగా కొనివ్వాలన్న తపన. ఎప్పుడైనా బాధతో ఏడుస్తుంటే, తననెవరో హింసిస్తున్నారనే ఆవేదన. తరువాత పుట్టిన మాధవి, మాలిని కూడా అలాగే గారాబంగా పెరగసాగారు. వారి అందచందాల్ని చూస్తుంటే, తెలివితేటల్ని గమనిస్తుంటే, నిత్యకృత్యాల్ని పరిశీలిస్తుంటే 'ఈ ఆడపిల్లలు ఎందుకు పుట్టారు బాబోయ్ ' అన్న భావన ఒక్క క్షణం కూడా రాలేదు. పైగా 'పుడితే ఇలాంటి సంతానమే పుట్టాలి' అన్న ఆత్మసంతృప్తి ఎన్ని వందలసార్లు కలిగిందో.

ఆ తర్వాత పుట్టిన పాప, నామకరణానికి నోచుకోకముందే కన్నుమూసింది. ముగ్గురాడపిల్లల్తర్వాత పుట్టిన ఆడపిల్లయినా, ఆ పాప మరణం తమకెంతో మనస్తాపాన్ని కలగజేసింది. భూమ్మీదికి వచ్చి కేవలం పోజరు వేయించుకొని, కన్నుమూసిన ఆ చిరుజీవి నిష్క్రమణ ఓ నాల్రోజులు విషాద వాతావరణంలో ముంచింది.

ఆ తర్వాత పుట్టిన పాప, నామకరణానికి నోచుకోకముందే కన్నుమూసింది. ముగ్గురాడ పిల్లల్తర్వాత పుట్టిన ఆడపిల్లయినా, ఆ పాప మరణం తమకెంతో మనస్తాపాన్ని కలగజేసింది. ఓ నాల్రోజులు విషాద వాతావరణంలో ముంచింది.

తిరిగి మామూలుగా కదిలిపోసాగింది జీవనస్రవంతి.

ఆ తరువాత రెండేళ్ళకి జరిగింది బాబు జననం. బాల భాస్కరుడి లేత కిరణాల పసిడి ఛాయలు విస్తరించినట్లుగా బాబు జననం ఇంటిల్లిపాదినీ ఆనందడోలికల్లో ముంచివేసింది.

అక్కల సంబరమైతే సరేసరి. వాడిమీద ఈగవాలితే చాలు! ఎలాగైనా దాన్ని పట్టుకొని చంపేవారు. వాడి పక్కలో చీమ కనిపిస్తే చాలు, దాన్ని నలిపేసేవారు. ఓ క్షణం ఏడుపు మొదలెట్టాడంటే, ముగ్గురూ వంటింట్లోకి పరుగెత్తి అమ్మ చెవుల్ని హోరెత్తించేవారు.

పాలు పట్టమని అమ్మ చెప్తే ముగ్గురూ పోటీపడేవారు. వాడు 'ఉక్కు' 'ఉంగ్' అంటే తమ్ముడు మాట్లాడుతున్నాడని కేరింతలు కొట్టేవాళ్ళు. ఊయలకు కట్టిన రంగురంగుల చక్రంతో వాడేదో సంభాషిస్తున్నట్టు గోడచాటునుంచి గమనించే జానకి 'నా బంగారు తండ్రే' అంటూ ముద్దుల్తో ఉక్కిరిబిక్కిరి చేసేది. అంతెందుకు...? తను మాత్రం తక్కువా?

నాన్నగారి ఫోటోముందు నిల్చుని ఆయన మీసాలకి దీటుగా తన మీసాల్ని దువ్వుకుంటూ 'మన వంశానికి చక్కని వారసుణ్ణి కన్నాను నాన్నగారూ' అని ఎన్నిసార్లు గర్వంగా అనుకోలేదు.


అవును... గర్వపడడూ మరి...

ఆడపిల్లల వరుసక్రమంలో పుట్టిన ఒక్కగా నొక్క మగపిల్లాడు... తన వంశాన్ని మరో మెట్టు పైకి కొనసాగించగల సమర్థుడు జన్మించాడంటే... గర్వపడని తండ్రి ఉంటాడా మరి...?

పిల్లల పెంపకంలోనూ, చదువుసంధ్యల్లోనూ ఏనాడూ ఏలోటూ రానివ్వలేదు. తాత, తండ్రుల బాపతు ఆస్తిపాస్తులు అమ్మినాసరే, వారి జీవితాలను తీర్చిదిద్దాలన్నదే తన ఆశయం.

అటు చదువులోనూ, ఇటు సాహితీ సాంస్కృతిక కార్యక్రమాలలోనూ, ఆటపాటల్లోనూ ఎన్నో విజయాలను సాధిస్తుంటే, ఎందరెందరితోనో 'భేష్' అనిపించుకొంటుంటే, ఆ ఆనందాన్ని జానకితో పంచుకున్న అనుభూతులు... నిజంగా ఎంత తీయగా ఉండేవి.

సాగుతున్న కాలవాహిని సంవత్సరాల్ని హరించుకుంటూ పోయింది. అమ్మాయి పెళ్ళిగురించి తన శ్రేయోభిలాషులు అడిగేవరకూ దాని గురించి రవంత



కూడా ఆలోచించలేదు తను. అప్పుడు చూశాడు మాలతిని. 'నిజంగానే పెళ్ళికెదిగింది కదూ' అనుకొన్నాడు మనసులోనే. వయసు తెచ్చిన మార్పులతో కుందనపు బొమ్మలా కనబడుతుంది. చదువుకూడా పూర్తికావస్తుంది. ఇంక ఆలస్యం చేయకూడదన్నదే తడవుగా వరాన్వేషణ ఆరంభించాడు. మరీ ఎక్కువ కష్టపడకుండానే లక్షణమైన అబ్బాయి దొరికాడు. ఐ.ఎ.ఎస్ పాసై ప్రొబేషనరీ పీరియడ్‌లో ఉన్నాడు. ఇంతో అంతో వైభవంగానే జరిగింది పెళ్ళి.

కన్యాదానం చేస్తుంటే కళ్ళు వర్షించసాగాయి. ఇరవైఏళ్ళుగా లాలించి పెంచిన చేతులు; ముక్కుపచ్చలారని ముద్దులపాపాయిని, ముగ్ధమనోహర యువతిగా తీర్చిదిద్దిన చేతులు, ఇంకో మగాడికి ఆమెను అప్పగిస్తున్నాయి.

నిన్నటివరకు ఎవరతను...?

రేపటినుండి అతనే సర్వస్వం కదూ...?

మాలతి పెళ్ళి అయిపోయింది. "భర్త" అనబడే ఓ యువకుడు గద్దలా తన్నుకుపోయాడు. కన్నది తను,

పెంచింది తను, పోషించింది తను సమాజానికి గర్వకారణమయ్యే పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దింది తను. దాదాపు రెండువందల నలభై నెలల అనుబంధాన్ని ఇరవైనాలుగ్గంటల్లో తుంచేసి వెళ్ళిపోయింది.

మాలతిభర్తకు భోపాల్‌లో పోస్టింగ్ వచ్చిందని తెల్సింది. సంవత్సరానికోసారి కనబడటం కూడా కష్టమే. అదికూడా ఓ నాల్రోజులకంటే ఎక్కువ ఉండదు. తను లేకపోతే తన భర్తకు ఒక్క క్షణం తోచదంటుంది. ఏం చెయ్యగలడు తను...?

మరో మూడేళ్ళకి మాధవి పెళ్ళి జరిగింది. అత్తవారిది విశాఖపట్నం. ఇంటికోడల్ని పుట్టింటికి పంపడం వారి ఆనవాయితీ కాదుట. ఆ మధ్య జానకికి టైఫాయిడ్ వస్తే వరుసగా నాలుగు ఉత్తరాలు రాస్తే, ఓ రెండ్రోజులకి మాత్రం పర్మిషనిచ్చారు. ఏడుస్తూ వెళ్ళిపోయింది పాపం! మరి వారేమైనా హింసిస్తారా అంటే, అలాంటిదేం లేదుట. ఎంతో ఆప్యాయతతో చూస్తారట. అదేం మనస్తత్వమో మరి...?

ఆ తరువాత రెండేళ్ళకి తనతోటు మెడిసిన్ చదువుతున్న ఓ అబ్బాయిని ప్రేమించానంది మాలిని. వారి పెళ్ళికి ఇటువైపునుండి కాని, అటువైపునుండి ఏరకమైన అభ్యంతరాలు లేకపోవడంతో నిరాటంకంగా జరిగింది పెళ్ళి. పెళ్ళయిన రెండేళ్ళకే పై చదువులకని అమెరికా వెళ్ళి, ఉద్యోగాలు దొరికితే అక్కడే స్థిరపడిపోయారు.

మధుకర్‌కూడా తనకేనాడూ ఏరకమైన సమస్యలూ సృష్టించలేదు. శ్రద్ధగా చదువుకొనేవాడు. అప్పుడప్పుడూ లైబ్రరీకి వెళ్తూ రకరకాల పుస్తకాల్ని చదివేవాడు. రోజూ పొద్దున, సాయంకాలం వ్యాయామం చేస్తూ మంచి శరీరపుష్టి పెంచసాగాడు.

డిగ్రీ ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడు.

బ్యాంకింగ్ సర్వీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు, రైల్వే సర్వీస్ కమిషన్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, యు.పి.ఎస్.సి మొదలగు సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షలన్నింటికి అపియరయ్యేవాడు. కొన్నింటిలో సెలక్షన్ వచ్చినా అవి తనకిష్టం లేక వెళ్ళలేదు. చివరికి ఐ.పి.ఎస్‌కి సెలక్టయి ట్రైనింగ్ పూర్తిచేశాడు.

తన జీవిత భాగస్వామి సెలక్షన్ తలిదండ్రులకే వదిలిపెట్టే, ఆ విషయంలో తనెంత [illegible]ష్టపడ్డాడని. దాని ఫలితమే బంగారంలాంటి సాంప్రదాయం నుండి వచ్చిన చక్కని ఆభరణం వనజ.

గోడ గడియారం నాలుగ్గంటలు కొట్టేసరికి ఉలిక్కిపడ్డాడు మహేశ్వరరావు.

అప్పుడే తెల్లవారవచ్చింది కదూ....?

ఉదయం ఏడు గంటల ఎక్స్‌ప్రెస్‌కే మధుకర్, భార్యతో సహా వెళ్ళాలి.

సామాను ముక్తసరిగా రాత్రికే సిద్ధం చేసుకున్నారు. ఇక తనుకూడా కాలకృత్యాలు ముగించుకొని వాళ్ళని సాగనంపడానికి సిద్ధపడాలి.

అప్పుడప్పుడు కోడలికి అత్త ఇచ్చే సలహాలు తప్ప నిశ్శబ్దంగా తమ పనులు తాము చేసుకొంటున్నారు. ఆరున్నర కావస్తోంది.

ప్రశిక్షణ తు.చ తప్పకుండా ఉదయిస్తున్నాడు సూర్యుడు.

“వెళ్ళొస్తాం నాన్నా” బాధను దిగమింగుకొని వణుకుతున్న గొంతుతో అన్నమాటలు.

‘ఈ బాబేకదూ...? మూడు చక్రాల సైకిలుపై ‘ఇటు రారువావా’ అని అరుస్తూ తిరిగేవాడు.’

‘ఈ వేలు పట్టుకొని స్కూలుకు నడుస్తూ ఎన్నో ముచ్చట్లు వాడి భాషలో చెప్పేవాడు వీడేకదూ...!

‘ఈ చిట్టివాన్నే కదూ... రాత్రి అరగంట ఆలస్యమైతే తన కోసం గడపమీద కూర్చుని కునికిపాట్లు పడుతుండేవాడు.

కంటికొలుకుల్లోని నీటిని కిందికి జారనివ్వలేదు.

పాదాలు స్పృశిస్తున్న వారిద్దరినీ లేపుతూ,

“దీర్ఘాయుష్మాన్భవ” అన్నమాట గొంతు దాటి బైటకి రాలేదు.

వాళ్ళు వెళ్ళిన అరగంటవరకు తనను ఉక్కిరిబిక్కిరి చేసింది దగ్గు, దమ్ము, ఆయాసం. ఓ టాబ్లెట్ వేసుకొని ఇంత కాఫీ తాగితే కాస్త ఉపశమనం కలిగింది.

ఇప్పుడిక మిగిలింది తను, జానకి మాత్రమే.

ఇద్దరు కూతుళ్ళు భర్తలతో వెళ్ళినలాగే, భార్యతో సహా వెళ్ళిపోయాడు కొడుకు.

ఆడ సంతానానికి, మగ సంతానానికి తేడా ఏమిటో అర్థం కాలేదు తనకి.

ఈ మధ్య తనకి కాస్త సీరియస్‌గా ఉంటే, చూడటానికి వచ్చి, తను కోలుకోకముందే ‘ఆయనగారికేవో బిజీ పనులున్నాయని, పిల్లలకి పరీక్షలున్నాయని’ ఏదేదో హడావిడి చేసి మాలతి వెళ్ళిపోలేదూ... మరి తనేం చేయగలిగాడు...?

‘మీరెంత బాధపడ్తున్నా దూరాన్నుండి ఏడ్వడం తప్ప ఏమీ చేయలేని అశక్తురాలను నాన్నా’ అంటూ మాధవి ఉత్తరం రాస్తే మటుకు ఏమైనా అనగలిగాడా. ఊహూ...

‘డియర్ డాడీ! హౌ ఆర్ యూ? వుయ్ ఆర్ ఫైన్’ వంటి పదజాలంతో చిన్నది విదేశంనుంచి రాస్తుంటే వాళ్ళు విలాసంగా బతుకుతున్నారని గర్వపడాలా... కనుచూపు మేరలో లేదని కలత పడాలా...? బహుశా రేపు కొడుకు కూడా అంతే కావచ్చు.

పోలీసాఫీసరు కాబట్టి నగరాలకు, పట్టణాలకే వాడి జీవితం పరిమితం. తనెక్కడికీ వెళ్ళే వాడు కాదని వాడికి తెల్సు. ఎప్పుడైనా ఓ రెండ్రోజుల లీ[illegible] వస్తాడేమో?

‘ఏ శాంతిభద్రతల సమస్యలనో, ఏ మంత్రుల కార్యక్రమాల తొందర్లోనో ఉంటాడు తప్ప



## చదువు

క్లాస్ తప్పిన కొడుకుని చివాట్లేస్తూ తండ్రి—

“మా కాలంలో అయితే మేం వీధి దీపాల కింద చదువుకుని ఫస్ట్‌క్లాసులు తెచ్చుకునేవాళ్ళం తెల్సా?”

“ఇప్పుడు వీధుల్లో దీపాలెక్కడా వెలగటంలేదుగా నాన్నా!”

—డి.హరినాథ్ (వరంగల్)




## బాధ

ముకేష్‌పోయాక రేఖ వైపు ముందుగా మాట్లాడింది. తల్లి పుష్పవల్లి.

అల్లుడి మరణవార్త ఆలస్యంగా తెల్సింది ఆవిడకి. తెల్సాక తల్లడిల్లిపోతూ — “ముకేష్ నా కూతురు బతుకు బండలు చేసిపోయాడు. అసలు ఆత్మహత్య ఎందుకు చేసుకున్నట్టు? ఈ లోకంలో ఎందరాడవాళ్ళు డైవోర్స్ అడగటం లేదు మొగుళ్ళని? వాళ్ళంతా ఇలాగే ఆత్మహత్యలు చేసుకుంటున్నారా చెప్పండి? జరిగిన ఘోరమేదో జరిగిపోయింది. ఈ షాక్‌నుంచి నా కూతుర్ని నేను కాపాడుకోవాలి. పేపర్‌వాళ్ళు రాసే నానా చెత్త చదివి, రేఖ చాలా కుంగిపోతోంది. రేఖని సినిమాలైన్‌లో చేర్చి చాలా పొరపాటు చేసా. రాధలాగే రేఖ కూడా పెళ్ళి చేసి అత్తారింటికి పంపివుంటే తల్లిగా నాకింత క్షోభ తప్పేది. ఏది ఏమైనాసరే నా కూతురి జీవితం నా జీవితంలా కానీయను. జరిగిందానికి ఎంతో బాధపడ్తున్నా” అంటూ భోరుమంది.

—ఆరెల్లెల్





**జీతం**

పెళ్ళికాకముందు మీ జీతం రెండు వేలని — ఇప్పుడు వెయ్యే తెచ్చిస్తున్నారే?''

''మన పెళ్ళికి ముందు నిన్ను ప్రేమించటానికి చాలా అప్పులు చేశా. అవి తీర్చాలిగా. అందుకే సగం జీతమే వస్తోంది'' బుద్ధిగా జవాబిచ్చాడు భర్త.

—డి.హరినాథ్
(వరంగల్)

స్థిరంగా తనవద్ద ఉండగలదా...?

నలుగురు పిల్లల్ని కని, పెంచి, తీర్చి దిద్దటానికి నాలుగు దశాబ్దాల్ని ధారాళంగా ఖర్చు చేశాడు తను. ఇప్పుడు మిగిలిందేమిటి...? జానకి మిగిలింది.

అవును... అదే జానకి... మాలతి పుట్టకముందు... సంవత్సరం క్రితం మంగళ వాయిద్యాల ఘోషతో 'ధర్మేచ, అర్థేచ, కామేచ, మోక్షేచ....' అంటూ చేతిలో చెయ్యేసి ప్రమాణం చేసిన జానకే ఇప్పుడు తన ముందుంది.

ఆనాటి సంస్కృత శ్లోకం జానకి కర్థమయిందో లేదో కాని, 'సౌఖ్యాన్నిచ్చేందుకు, సంతానాన్ని కనేందుకు, సపర్యలు చేసేందుకు, సాగనంపేందుకు' నేనే ఉన్నాను అంటున్నట్టు జానకి కనబడ్తుంటే, ఓ సుదీర్ఘ నిట్టూర్పుతో ఆలోచనా ప్రవాహానికిక అడ్డుకట్టవేసి వర్తమానంలోకి అడుగుపెట్టాడాయన.

* * *

ఓ మూణ్ణెల తర్వాత కొడుకు దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది.

''అమ్మా నాన్నలకు... నమస్కృతులతో,

క్షేమంగానే చేరుకున్నాం. గవర్నమెంటు క్వార్టర్సే దొరికింది కాబట్టి ఇంటి విషయం ఏమీ కష్టం కాలేదు. ఓ పదిహేను రోజుల్లో ఇచట జీవన విధానానికి అలవాటుపడ్డాం. ఉద్యోగంలోనూ ఏ సమస్యలూ లేవు.

ఇకపోతే... ఓ ముఖ్య విషయం గురించి ఈ ఉత్తరం రాస్తున్నాను.

నాన్నా!

మేము రేపు బయల్దేరుతున్నామన్న రాత్రి మీరొక్క క్షణంకూడా నిద్రపోలేదని నాకు తెల్సు. ఎలా తెలుసంటారా...? నేనుకూడా నిద్రపోలేదు కాబట్టి— కారణం... ఇద్దరిదీ ఒకటే.... అంతర్మథనం.

ఆ ఒక్కరోజు రాత్రే కాదు నాన్నా!

రోజుల తరబడిగా నా హృదయాంతరాల్లో ఘర్షణ జరిగేది.

'నేటి సామాజిక జీవితంలో సంతానం యొక్క పాత్ర ఏమిటి...?

కొన్ని దశాబ్దాల క్రింటి జీవన విధానంతో పోలిస్తే నేటి సమాజ రీతులు చాలావరకు మారిపొయ్యాయి. ఆ రోజుల్లో తాము కన్న సంతానం తమ కనుచూపు మేరల్లోనే ఉండేవారు. పరుత్వాకర్షణ శక్తికి మించి ఉండేది రక్తసంబంధపు ఆత్మీయత. మానవత్వ విలువలకు మాత్రమే పెద్దపీట వేసేది ఆనాటి సమాజం. వృద్ధులైన తల్లిదండ్రులను, కొడుకులు, కోడళ్ళు, కూతుళ్ళు, అల్లుళ్ళు సేవ చేయాలన్న 'నిబంధన' అనేది లేకున్నా, దాన్నొక 'కోడ్ ఆఫ్ కండక్ట్'గా భావించేది సమాజం. మమత, మానవత, ఆత్మీయత అనేవాటి కర్థం చిన్నారి బాలల్నుంచి మొదలుకొని శతాధిక వృద్ధులవరకు కూడా తెలిసేది.

కానీ, అభివృద్ధి చెందుతున్న నాగరికత సమాజపు పోకడల్ని మార్చివేసింది. క్షణక్షణం అభివృద్ధి చెందుతున్న 'సైన్స్' మనిషిని బిజీగా చేసింది. దైనందిన చర్యలు చాలామటుకు యాంత్రికంగా మారిపోయాయి. అవసరాలు పెరిగిపోయాయి. ఈ పని చేస్తేకాని ఈ అవసరం తీరదు అనే పరిస్థితి వచ్చింది. మనిషికి మనిషికి దూరం పెరిగింది. మనసులమధ్య ఉండే మమతానురాగం తగ్గింది.

నాన్నా!

నలుగుర్ని కన్నావు. అణుమాత్రం పొరపాటు లేకుండా పరిపూర్ణ వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజానికి అప్పగించావు. ఏం లాభం నాన్నా...? ఇప్పుడు నీకు దగ్గరుండి రవ్వంత సానుభూతి చూపించే వారెవరైనా ఉన్నారా? 'మీనాన్న ఖచ్చితంగా ఇరవైనాలుగ్గంటల్లో మరణిస్తాడని' ఏ డాక్టరైనా చెబితే, నీ చివరిచూపు దక్కించుకొనే పరిస్థితి, నీ సంతానంలో ఏ ఒక్కరికైనా ఉందా నాన్నా...? ఆ అవకాశం ఎవరికీ లేదుకదూ నాన్నా...? కూతుళ్ళే కాదు... కొడుకునైవుండీ ఏం ప్రయోజనం...?

మరెందుకు నాన్నా ఈ సంతానం...?

అనారోగ్యంతో బాధపడ్తున్న దశలో అందుబాటులో లేని సంతానం; ఆప్యాయతతో ఆదరించలేని సంతానం; ఉండికూడా లేమితో బాధపడేకన్నా అసలులేని పరిస్థితే బాగుంటుంది కదూ నాన్నా!

అందుకే వనజ, నేను రోజుల తరబడి సుదీర్ఘంగా ఆలోచించుకొని, చర్చించుకొని ఓ నిర్ణయానికి వచ్చాము నాన్నా...?

సంతానాన్ని అసలే కనవద్దని ఆపరేషను చేయించుకొన్నాం.

'వంశాభివృద్దే ప్రతి మగవాడి ప్రథమ కర్తవ్యం' అన్న వాక్యానికి భరతవాక్యం పలుకుతున్నాను. ఈ అభిప్రాయం దేశాభివృద్ధికి నాందీవాక్యం కావాలని కోరుతున్నాను.

ఓ ఇరవైమంది అనాథ పిల్లల్ని చేరదీసి ఓ చిన్న అనాథ శరణాలయం నడపటానికి వనజ నిశ్చయించుకుంది. ఇద్దరం కల్సి అందుకు శాయశక్తులా కృషి చేస్తున్నాం. వారే మీకు కాబోయే మనుమలు, మనుమరాండ్రు.

మా ఈ సాహసోపేత నిర్ణయాన్ని మీరు ఆమోదించకున్నా, ఆవేశించి శపించకండి.


నన్ను క్షమిస్తూ... ఇక సెలవిప్పిస్తారు కదూ...!

నమస్కృతులతో
మీ
మధుకర్.

జానకి, ఉమామహేశ్వరరావు— ఇద్దరూ ఆ ఉత్తరాన్ని చదువుకున్నారు.

'వీడికిదేం దుర్బుద్ధి' అని ఏడుస్తూ ఆమె బాధపడ్తుంటే,

'చాలా మంచిపని చేశావు బాబూ' మనసులోనే అనుకున్నాడు ఉమామహేశ్వరరావు ఆర్ద్రత నిండిన కళ్ళతో. *






గుర్తింపు

తెలుగులో సరిత, రోజారమణి మంచి నటీమణులే అయినప్పటికీ తెరపై అంతగా రాణించలేకపోయారు.

డబ్బింగ్ ఆర్టిస్టులుగా మాత్రం మంచి పేరు తెచ్చుకున్నారు.

ఇప్పుడిలాగే రోహిణి కూడా మంచి డబ్బింగ్ ఆర్టిస్ట్ అనిపించుకుంటోంది.

'గీతాంజలి'లో గిరిజకు, 'శివ'లో అమలకు, 'అంజలి'లో రేవతికి — ఇలా హీరోయిన్‌లకు తన వాయిస్‌నిచ్చి గుర్తింపు సంపాదించుకుంది రోహిణి.

—బి.పద్మజ